# బుసలు కొట్టుతుంది



మీకు చదువు. పదవులెందుకురా
లంజకొడుకుల్లారని
మాకు సేవ చేయడానికే వున్నారని
మాదమేక్కిన మాటలాంటడొకాడు.

మీరు చదువుకొని
మాతో సమానంగా ఉద్యోగాలు చేస్తే
మాకు ఎవరు సేవ చేస్తారని
అంటాడు ఒక సన్నాసి.

పసిపాపలను రేపులు చేస్తే
పాపం కాదంటాడు ఇంకో సన్నాసి
దళిత మహిళలను అనుభవిస్తే
పుణ్యమంటాడు మరొకడు.

ఇప్పుడు చెప్పుతుండు గరికపాటి
బడికిపోయే పెదపిల్లలకు
మధ్యాహ్న భోజనం గ్రుడ్డు ఎందుకని
శోభనం పెళ్ళికొడుల కూర్చోబెట్టడానిక
అని విషం కక్కుతుండు.

తలకేక్కిన ఆధిపత్య కులహంకారం
బుసలు కొట్టుతుంది మనువాదం
మా దళితులను గుడిలోకి రావద్దని
చనిపోయిన భౌతిక దేహాన్ని
నడి విధిగుండా స్మశానంకు పోవద్దంటు
దహనం చెయ్యద్దంటుంది.

శుద్రులకు చదుకునే హక్కులేదని
చదుకుంటే నాలుకకోయమని చెప్పిన
నాటి మను ధర్మశాస్త్రన్ని
నేడు అమలు చేయచ్చుస్తుండ్లు
అందుకే రాజ్యాంగన్ని రద్దు చేయడానికి
బుసలు కొట్టుతుండ్లు మనువాదులు.

– శ్రీహరి


# 13వ వార్డులో అభివృద్ధి పనులకు ఊపు స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి



**ఏటూరునాగారం,మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘనపూర్ గ్రామంలోని 13వ వార్డులో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధి ఆవుల అక్షయ స్వయంగా ముందుండి కాల్వలు, సైడ్ డ్రైన్ల శుభ్రం చేయించే కార్యక్రమాలు చేపడుతున్నారు.గ్రామంలో ఎక్కడైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని ప్రజలను కోరుతూ,"నేను మీ ఇంటి ఆడబిడ్డలా, అక్కలా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని ఆమె తెలిపారు.ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, చెత్త తొలగింపు, కాల్వల శుభ్రత వంటి పనులను నిరంతరం నిర్వహిస్తున్నారు. స్థానికులు కూడా ఈ చర్యలను అభినందిస్తూ, తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సమస్య ఉంటే నేరుగా ఫోన్ చేయండి: 85005 84628

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న బండి సంజయ్...

- మేళతాళాలతో కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు.
- ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్.







**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,మార్చి21(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు మధ్యాహ్నం కొండగట్టుకు వచ్చారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ తోపాటు పలువురు కార్పొరేటర్లతో కలిసి అంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కేంద్ర మంత్రి రాకను పురస్కరించుకుని మేళతాళాలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అంజన్న ఆలయం చుట్టూ బండి సంజయ్ ప్రదిక్షణలు చేశారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలోకి వెళ్లిన బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు శాలువా కప్పి ఆశీర్వచనం అందించారు.

# రంజాన్ పండుగను పురస్కరించుకొని చిన్న ఆచంపల్లి ఈద్గా వద్ద భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు..



**గంగాధర మార్చి21(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చిన్న ఆచంపల్లి గ్రామంలో రంజాన్ వేడుకలనుశనివారం రోజున గ్రామంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాచిన్న ఆచంపల్లి ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం నుండి గర్షకుర్తి విలాసాగర్ పెద్ద ఆచంపల్లి చిన్న ఆచంపల్లి గట్టుబుత్కూర్ ఈ ఐదు గ్రామాల ముస్లింలు రంజాన్ బక్రీద్ పండుగలకు ఈ ఈద్గా వద్దనే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తామని తెలిపారు. పూర్వపు ఈద్గా శిథిలావస్థకు చేరుకోగా ఆ ఈద్గా వెనకాలే నూతన ఈద్గాను నిర్మించామని అన్నారు. గతంలో ఏ విధంగా అయితే ఇక్కడ ప్రార్థనలు నిర్వహించామొ భవిష్యత్తులో అదే విధంగా ఈ ఈద్గా వద్ద ప్రార్ధనలు నిర్వహిస్తామని తెలిపారు.ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇమామ్ బిలాల్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ శు భాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ అంటేనే ముస్లింలకు అతిపెద్ద గొప్ప పండుగని ముస్లింలు నెలరోజులు ఉపవాస దీక్షలు నిర్వహించి ఈరోజు రంజాన్ పండుగను ముస్లింలు చాలా సంతోషంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని అన్నారు.ఈ రంజాన్ పండుగ సందర్భంగా నూతన ఈద్గాలో ప్రార్ధనలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న ఆచంపల్లి పెద్ద ఆచంపల్లి గట్టుబూత్కూరు గర్షకుర్తి విలాసాగర్ గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు.

# రంజాన్ ఆనందంలో కల్లూరు కాంగ్రెస్ నేతల ఐక్యత

- తేనేటి విందులో సందడి
- ఉపవాస దీక్షకు ముగింపు... సోదరభావానికి ప్రతీకగా రంజాన్ విందు
- కల్లూరులో రంజాన్ వేడుకలు ఘనంగా నేతల శుభాకాంక్షలు, ఐక్యత సందేశం





**కల్లూరు, మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర్ రోడ్‌లో గల కల్లూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్ నివాసంలో రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటి విందు ఘనంగా జరిగింది. ఈ విందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమం లో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, సంతాన వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ ధారా రంగా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆలకుంట నరసరావు, 16 వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, 20వ వార్డు కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, పోట్రు అర్జున్ రావు, ఉబ్బన ప్రభాకర్ రావు, వేము దినాకర్, తక్కెళ్ళపాడు దుర్గాప్రసాద్, పెద్ద బోయిన శీను, ఉబ్బన ప్రభాకర్ రావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, పసుపులేటి శీను, తోట సుబ్బారావు, కుంచాల గురవయ్య, చెన్నుపాటి బాజీ, షేక్ ఇంతియాజ్, షేక్ బాజీ బాబా, షేక్ అఫ్రోజ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సోదరభావం, సహనానికి ప్రతీక అని అన్నారు. ఒక నెలపాటు ఉపవాస దీక్ష పాటిస్తూ ఆత్మశుద్ధి, క్రమశిక్షణ, దైవభక్తి పెంపొందించుకునే పవిత్ర కాలమే రంజాన్ అని పేర్కొన్నారు. ఉపవాసం ద్వారా పేదల బాధలను అర్థం చేసుకుని, దానం చేయడం ద్వారా సమాజంలో సమానత్వాన్ని పెంపొందించడమే ఈ పండుగ యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలందరూ మతభేదాలు మరిచి ఐక్యంగా జీవించాలని, ప్రేమ, పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ ప్రతి ఇంటా సుఖశాంతులు నింపాలని కోరుతూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# చౌక ధరకే మెడిసిన్: ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలను వినియోగించుకోండి

- కరీంనగర్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన
- కరీంనగర్ డాక్టర్ స్ట్రీట్స్‌లో "ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాన్ని" ప్రారంభించిన కేంద్ర మంత్రి...








**కరీంనగర్,మార్చి21(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో మెడిసిన్స్ కొనుగోలు సామాన్య ప్రజలకు భారంగా మారిన నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ ప్రజలంతా పీఎం జన ఔషధి కేంద్రాల్లో దొరికే చౌక మందులను వినియోగించుకోవాలని కోరారు. ఈరోజు కరీంనగర్ లోని ముకరంపుర డాక్టర్ స్ట్రీట్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ "ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రం"ను ప్రారంభించారు. పేద ప్రజలకు వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో నరేంద్రమోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చారని చెప్పారు. దీంతోపాటు ప్రైవేట్ మెడికల్ షాపుల్లో మెడిసిన్స్ కొనుగోలు చేయాలంటే అత్యంత ఖరీదైన వ్యవహారమైందన్నారు. మెడిసిన్ కొనుగోలు చేసే స్థోమత లేక ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల బాధలు, ఆర్థిక కష్టాలు తెలుసు కాబట్టే నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున "ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలు" తెరిచి చౌక ధరకే మెడిసిన్స్ అందిస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలు అంటే ప్రభుత్వం తక్కువ ధరలకు నాణ్యమైన జనరిక్ మందులు అందించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక మెడికల్ స్టోర్లు అని, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన అనే పథకం కింద నిర్వహించబడుతున్నాయని తెలిపారు. బ్రాండెడ్ మందులపై ఖర్చు తగ్గించడం, గ్రామీణ ప్రాంతాల్లో కూడా చౌక ధరలకే మందుల అందుబాటులో ఉంచడం, ఆరోగ్య సేవలను అందరికీ అందుబాటులోకి తేవడంతోపాటు ప్రజలను జనరిక్ మెడిసిన్ వాడకాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మోదీ ప్రభుత్వం ఈ జన ఔషధీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.

# ఈదుల్ ఫితర్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు..





**కరీంనగర్ టౌన్ మార్చి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్ర ఈదుల్ ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నగరంలోని షేక్ సాలెహ్ ఈద్గా, రేకుర్తిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులకు ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. ప్రార్థనల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం హైమాస్ట్ ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేసిన కాలనీ అధ్యక్షులు ఏ.విజయేందర్ రెడ్డి



**ఉప్పల్ మార్చి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామంతాపూర్ డివిజన్ వెంకట సాయి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన బ్రిడ్జ్ (బాక్స్ కల్వర్ట్) వద్ద రాత్రి వేళల్లో పూర్తి చీకటి నెలకొనడం వల్ల మహిళలు, పిల్లలు, వృద్ధులకు తీవ్ర భద్రతా సమస్యలు ఏర్పడుతున్నాయని వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి. జాంగిర్ తో కలిసి కాలనీ సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి సమస్యను వివరించారు, రాత్రి సమయాల్లో ఆ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు చేరుకొని మద్యం సేవించడం, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతోందని, దీని వల్ల కాలనీ ప్రజల్లో భయాందోళనలు పెరిగాయని చెప్పారు.మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని, వెంటనే ఆ బ్రిడ్జ్ వద్ద హైమాస్ట్, ఎల్ఈడి లైట్లు,పోల్స్‌ను మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నీ కమిటీ సభ్యులతో కలిసి కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి కోరారు.ఈ చర్యలు తీసుకుంటే రాత్రి వేళల్లో వెలుతురు మెరుగుపడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడటంతో పాటు ప్రజల భద్రత కూడా పెరుగుతుందని అధ్యక్షులు విజయేందర్ రెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ త్వరలో ఈ సమస్యను పరిష్కరించి వెంటనే ఐమాక్స్ లైట్ పోల్ను లైట్ పోల్స్ ను మంజూరు చేయిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట సాయి నగర్ కాలనీ టీం సభ్యులు ఆర్ గోవింద్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ ,రామకృష్ణ,శివ, నరసింహ , చలపతిరావు, అశోక్,నరసింహ ,విద్యాసాగర్, రమేష్ శెట్టి తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

